## క్లుప్తంగా

### సమస్యలు పరిష్కరించాలి



కూలీలతో మాట్లాడుతున్న జానకీరాములు

చింతకాని: ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వత్సవాయి జానకీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని నర్సింహాపురం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో కూలీలను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారానికై ఈ నెల 20న మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాలో కూలీలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఉపేందర్ పాల్గొన్నారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చింతకాని: మండలంలోని నాగులవంచ, కొదుమూరు గ్రామాలకు చెందిన మంకెన వెంకటేశ్వర్లు, చిట్టిమోదు అర్జున్‌లకు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.39,500లు మంజూరయ్యాయి. ఈ మేరకు శనివారం వారి నివాసాలలో బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు చెక్కులు అందించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సిఫారసుతో మంజూరైనట్లు తెలిపారు. నాయకులు అప్పారావు, రాధాకృష్ణమూర్తి, రామకృష్ణ పాల్గొన్నారు.

### సభను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న పీసీసీ సభ్యుడు రాందాస్ నాయక్

కొణిజర్ల: సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు సభను జయప్రదం చేయాలని పీసీసీ సభ్యుడు మాలోత్ రాందాస్ నాయక్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని తుమ్మలపల్లి, మల్లుపల్లిలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 25న పాదయాత్ర ముగింపు సందర్భంగా ఖమ్మంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారని, ఈ సభకు కాంగ్రెస్ పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతారన్నారు. కావున కొణిజర్ల మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో రావాలన్నారు. కార్యక్రమంలో తుమ్మలపల్లి సర్పంచ్ రేణుక, నాయకులు వెంకటేష్, సత్యనారాయణ, సునీల్‌రెడ్డి, పుల్లారావు, రామకృష్ణ, రామలక్ష్మణుడు పాల్గొన్నారు.

### చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

కల్లూరు: మండలంలోని ముచ్చవరం పంచాయతీ పరిధి విశ్వనాథపురానికి చెందిన దుగ్గిరాల నరసింహారావు(36) ఈనెల 12వ తేదీన పురుగుల మందు తాగగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇంట్లోనే ఆయన పురుగుల మందు తాగగా గుర్తించిన కుటుంబ సభ్యులు కల్లూరు, ఖమ్మంలో చికిత్స చేయించాక హైదరాబాద్ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందాడని, రుణబాధలు, కుటుంబ కలహాల నేపథ్యాన ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

### రోడ్డు ప్రమాదంలో వివాహిత మృతి



సంధ్య (ఫైల్)

మధిర: మండలంలోని రాయపట్నం సమీపాన బాణాసంచా దుకాణం వద్ద శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వివాహిత మృతి చెందింది. ఖమ్మం సమీపంలోని టేకులపల్లికి చెందిన ధరావత్ మన్మోహన్ సింగ్, ఎన్టీఆర్ జిల్లా కొణతమాత్మకూరుకు చెందిన సంధ్య (19) ఐదు నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరు కొణతమాత్మకూరు నుంచి బంధువుల పిల్లలతో ద్విచక్ర వాహనంపై సినిమా చూసేందుకు మధిరకు వస్తున్నారు. ఈ క్రమంలో మధిర నుంచి రాయపట్నం వెళ్తున్న కారు ఢీకొట్టడంతో సంధ్య అక్కడికక్కడే మృతి చెందింది.

### ప్రకృతి వనానికి మంటలు

కల్లూరు రూరల్: కల్లూరు మండలం హనుమతండా గ్రామపంచాయతీలోని పల్లె ప్రకృతి వనంలో శనివారం మంటలు అంటుకున్నాయి. ఆకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో చెట్లు కాలిపోయాయి. సర్పంచ్ మోహన్‌రావు ఇచ్చిన సమాచారంతో సత్తుపల్లిలోని అగ్నిమాపక కేంద్రం చేరుకుని మంటలు అదుపు చేశారు.

# సత్తుపల్లికి ‘టీఎస్ బీ పాస్’ అవార్డు

- ఇంటి అనుమతుల జారీలో వేగానికి గుర్తింపు
- మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా అందుకున్న మేనేజర్



మంత్రి కేటీఆర్ నుంచి అవార్డు స్వీకరిస్తున్న సత్తుపల్లి మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసరావు

సత్తుపల్లిటౌన్: భవన నిర్మాణ అనుమతుల మంజూరులో సత్తుపల్లి మునిపాలిటీకి రాష్ట్రస్థాయిలో టీఎస్ బీ పాస్ అవార్డు లభించింది. హైదరాబాద్‌లో శుక్రవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, సీడీఎంఏ సత్యనారాయణ చేతుల మీదుగా మున్సిపాలిటీ మేనేజర్ శ్రీనివాసరావు అవార్డు స్వీకరించారు. నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీలకు ఎనిమిది కేటగిరిల్లో రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డులకు పరిశీలన చేయగా తెలంగాణ స్టేట్ బిల్డింగ్ పర్మిషన్ విభాగంలో సత్తుపల్లి ఎంపికైంది.

**సులువుగా లభించేలా..**

భవన నిర్మాణ అనుమతుల కోసం మున్సిపల్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయకుండా పురపాలక శాఖ టీఎస్ బీపాస్‌ను రూపొందించి అమలు చేస్తోంది. నూతన సంస్కరణలతో సునాయసనంగా అనుమతులు జారీ అయ్యేలా దీనికి రూపకల్పన చేశారు. ఇళ్లు, బహుళ అంతస్తుల నిర్మాణ అనుమతుల జారీ కోసం ప్రవేశపెట్టిన ఈ విధానాన్ని సత్తుపల్లి మున్సిపాలిటీలో పక్కాగా అమలుచేస్తూ రాష్ట్రంలోనే ముందంజలో నిలిచింది. 2021 అక్టోబర్‌లో టీఎస్ బీపాస్ అమల్లోకి రాగా ఇప్పటి వరకు 307 నూతన భవన నిర్మాణాలకు 21రోజుల గడువులోగానే అనుమతులు జారీచేశారు. అలాగే, నిబంధనలకు విరుద్ధంగా 11 దరఖాస్తులను తిరస్కరించారు.

**గతంలో ఇలా..**

మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థల్లో భవన నిర్మాణ అనుమతుల కోసం గతంలో పైఅధికారుల నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు చేతివాటం లేనిదే ఫైలు కదిలేది కాదనే ఆరోపణలు ఉన్నాయి. నెలల తరబడి భవన నిర్మాణాలకు అనుమతులు రాకపోవటంతో దరఖాస్తు దారులు విసిగి వేసారిపోయేవారు. చివరకు నేతల కనుసైగల్లోనే అనుమతుల తతంగం జరిగేది. ఈ విధానాన్ని స్వస్తి చెప్పి అక్రమాలకు అడ్డుకట్ట వేసేలా టీఎస్ బీపాస్‌ను ప్రవేశపెట్టారు.

**ఇంకా మెరుగైన సేవలు అందిస్తాం..**



మున్సిపాలిటీ పరిధిలో పౌర సేవలను మరింత మెరుగ్గా అందించేందుకు కృషి చేస్తాం. అన్ని విభాగాలలో సుపరిపాలన అందించడానికి ప్రణాళికాయుతంగా పనిచేస్తున్నాం. ప్రస్తుతం అందుకున్న అవార్డు స్ఫూర్తితో పట్టణ ప్రగతికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతాం.

– కె.సుజాత, మున్సిపల్ కమిషనర్, సత్తుపల్లి

### జీపు జాతాను జయప్రదం చేయండి



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

మధిర: అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 16న ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నుంచి ప్రారంభమయ్యే జీపు జాతాను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు శీలం నరసింహారావు కోరారు. ఈ సందర్భంగా శనివారం మాటూరు అంగన్వాడీ కేంద్రం వద్ద గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్వాడీ ఉద్యోగులకు పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రతతో పాటు కనీస వేతనం 26 వేలు అందించాలన్నారు. కార్యక్రమానికి అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మురళి, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సంక్షేమానికి పెద్ద పీట



కారేపల్లి: సభలో మాట్లాడుతున్న వైరా ఎమ్మెల్యే రాములు నాయక్



ఎర్రుపాలెం: ప్రదర్శన ఇస్తున్న బాలికలు

కారేపల్లి/పెనుబల్లి: గిరిజనుల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయమని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా.. శనివారం కారేపల్లిలో, పెనుబల్లిలోని పార్థసారథీపురంలో గిరిజన సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కారేపల్లి మండలంలోని నూతనంగా ఏర్పడిన 16 పంచాయతీల్లోని నూతన భవనాలకు సంబందించిన శిలాఫలకాన్ని కారేపల్లి పోలీస్ స్టేషన్ సెంటర్‌లో ఎమ్మెల్యే రాములు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన ఆదివాసీ సాంప్రదాయ కొమ్ము నృత్యాలు పలువురిని అలరించాయి. అనంతరం పోలీస్ స్టేషన్ సెంటర్ నుంచి కారేపల్లి బస్టాండ్ సెంటర్ మీదుగా వైఎస్ఎన్ గార్డెన్ వరకు ప్రదర్శన కొనసాగింది. పెనుబల్లి మండలంలోని పార్థసారథీపురంలో పంచాయతీ, లైబ్రరీ, కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణాలను ఎమ్మెల్యే సండ్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోడు సాగు దారులందరికీ పట్టాలు ఇవ్వాలని ఆయనకు వినతిపత్రం అందించారు. అనంతరం గిరిజన సర్పంచ్‌లను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. అనంతరం ఆయా మండలాల్లో ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడారు. గిరిజన పోడు దారులకు పోడు హక్కు పత్రాలు, ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరివికాస్ మోటర్లు అందజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ పీడీ విద్యాచందన, ఏటీడబ్ల్యూఓ నర్సింగ్ తిరుమలరావు, ఎంపీపీ మాలోత్ శంకుతల, జెడ్పీటీసీ జగన్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉమాశంకర్, ఎంపీడీఓ చంద్రశేఖర్, సొసైటీ చైర్మన్ శ్రీనివాసరావు, సంతగుడి చైర్మన్ ఐలయ్య, ముత్యాల సత్యనారాయణ, బన్సిలాల్, రాంబాబు, పిచ్చయ్య, వీరన్న, సత్యనారాయణ, నాగేశ్వరరావు, పెనుబల్లిలో జెడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, గ్రామ సర్పంచ్ సామ్రాజ్యం, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్రావు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**మల్సూర్‌తండాలో..**

తల్లాడ: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని మల్సూర్‌తండా గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి తల్లాడ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బి.రవీంద్రరెడ్డి, సర్పంచ్ కల్యాణి, ఎంపీటీసీ మోహన్, కార్యదర్శి సుజాత, పాల్గొన్నారు.

**ఓబుల్‌రావు బంజరలో..**

కల్లూరు రూరల్: మండలంలోని ఓబుల్‌రావు బంజర్‌లో గిరిజన సంక్షేమ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ పాలనలో తండాల్లో అద్భుతంగా అభివృద్ధి జరిగిందన్నారు. ఈ సందర్భంగా లంబాడీల ఆరాధ్య దైవం సంతు సెవాలాల్‌కు పూజలు చేశారు.

**గురుకుల పాఠశాలలో..**

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని గురుకుల పాఠశాలలో శనివారం దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గిరిజన సంక్షేమ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మైసమ్మ, పోలేరమ్మ, సమ్మక్క, సారలమ్మ దేవతల రూపాల్లో బాలికలు వేషాలు వేసి అలరించారు. అనంతరం క్విజ్, వ్యాసరచన, డిబైటింగ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ పద్మావతి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

**సత్తుపల్లి మండలంలో..**

సత్తుపల్లిరూరల్: మండలంలోని యాతాలకుంట, చెరుకుపల్లి, రుద్రాక్షపల్లి గ్రామాల్లో శనివారం తెలంగాణ గిరిజనోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభలు నిర్వహించారు. గిరిజన సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అధికారులు వివరించారు. ఈ సమావేశాలలో సర్పంచ్‌లు తాటి మోహన్, పూచి చిలకమ్మ, పంచాయతీ కార్యదర్శి చెన్నారావు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ నిర్వీర్యానికి కేంద్రం కుట్ర



వాటర్ బాటిల్, మజ్జిగ ప్యాకెట్‌ను అందజేస్తున్న సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

తల్లాడ: ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. మండలంలోని తల్లాడ, నూతనకల్ గ్రామాల్లోని ఉపాధి కూలీలకు శనివారం ఎమ్మెల్యే వాటర్ బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సత్తుపల్లి నియోజకవర్గంలో 25వేల మందికి వాటర్ బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లను బండి పార్థసారథిరెడ్డి సహకారంతో అందింజేయడం జరుగుతుందన్నారు. కేంద్రం గ్రామాల్లోని ఉపాధి కూలీలకు కూలి, పనిదినాలు పెంచాల్సింది పోయి వాటిని తగ్గిస్తుందన్నారు. అంతేకాక పనిప్రదేశాల్లో కనీస సౌకర్యాలు అందించడంలో విఫలమైందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల వారిని ఆదుకునేందుకు ఆసరా, రైతులు, కల్యాణ లక్ష్మీ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉమామహేశ్వరరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, ఎస్సై సురేష్, ఎంపీడీఓ రవీంద్రరెడ్డి, దుగ్గిదేవర వెంకట్‌లాల్, దూపాటి భద్రరాజు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, శీలం కోటారెడ్డి, తూము శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలు ప్రభుత్వాలకు పట్టవా?



వైరా: తహసీల్దార్ అరుణకు వినతిపత్రం ఇస్తున్న రైతు సంఘం నాయకులు

వైరా: రాష్ట్రంలో రైతాంగం ఆగమవుతున్నా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు పట్టడం లేదని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ నారపోగు అరుణకు వినతిపత్రం అందించారు. ప్రభుత్వం రైతులకు తక్షణమే రూ.లక్ష రుణమాఫీ చేయాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల రేట్లు గణనీయంగా పడిపోవడంతో రైతు వ్యవసాయానికి దూరం అవుతున్నాడని తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చలపతిరావు, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, అప్పగుర్తి సర్పంచ్ మురళి, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీకాంత్, నాగార్జునరెడ్డి, రామకృష్ణ, రాజశేఖరరెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండ: రైతులు పంటను విక్రయించి రెండు నెలలు అవుతున్నా ఇప్పటి వరకు వారి ఖాతాల్లో నగదు జమ కాలేదని కిసాన్ సెల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మొక్క శేఖర్‌గౌడ్ అన్నారు. మండలంలోని కమలాపురం గ్రామంలో శనివారం కిసాన్ కాంగ్రెస్ సెల్ మండలాధ్యక్షుడు వల్లూరి భద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం కాంగ్రెస్ సెల్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష, ఉపాధ్యక్షుడిగా వల్లూరి భద్రారెడ్డి, మండెపూడి ఆనందరావు, మల్లెల రామారావు, వడ్డెల్లి వీరరాఘవులు, మందరపు ఉపేంద్రరావులతో పాటు మరికొంతమందిని వివిధ శాఖలుగా ఎన్నుకున్నారు. సమావేశంలో మధిర నియోజకవర్గ బి బ్లాక్ ఇన్‌చార్జ్ వీరబాబు, ముదిగొండ సొసైటీ డైరెక్టర్ ప్రదీప్తబాబు, ఇన్‌చార్జులు, నాయకులు ఇలవల పుల్లారెడ్డి, పసుపులేటి దేవేంద్రం, పందిరి అంజయ్య, మల్లెల అజయ్, మట్టా బాబురాంరెడ్డి, పిల్లుట్ల రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# ‘బీసీలపై కేసీఆర్‌ది సవతితల్లి ప్రేమ’



విలేకరుల సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి సంభాని, నాయకులు

కల్లూరు రూరల్: బీసీలపై కేసీఆర్ సవతితల్లి ప్రేమ చూపిస్తున్నారని మాజీమంత్రి సంభాని చంద్రశేఖర్ అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 135 బీసీకులాలు ఉండగా కేవలం 14కులాల వారికే రూ.లక్ష రుణసాయం ప్రకటించడం ఎంతవరకు సమంజసమన్నారు. గతంలో 3.5లక్షల మంది ఆర్థికసాయం కోసం దరఖాస్తు చేసుకోగా వారికి మొండిచెయి చూపారని విమర్శించారు. ఈ విధంగా మరోమారు బీసీలను మోసం చేశారని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీసీల కోసం ప్రత్యేక బీసీ డిక్లరేషన్ రూపొందిచడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు బైరెడ్డి మనోహర్‌రెడ్డి, కొండూరికిరణ్, అప్పారావు, రఘుపతిరెడ్డి, దుర్గాప్రసాద్, శ్రీనివాసరెడ్డి, ముత్యాలరెడ్డి, భద్రారెడ్డి, నాగిరెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీను, జమాల్, సాల్మాన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.


# దరఖాస్తు గడువు పెంచాలి



సత్తుపల్లిటౌన్: తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సత్తుపల్లిటౌన్/ఏన్కూరు: తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన బీసీ రుణాలకు గడువు వచ్చే నెల 20 వరకు పెంచాలని సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్, తెలంగాణ చేతివృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకుడు దండు ఆదినారాయణ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీలకు రూ.లక్ష ప్రకటించి ఈ నెల 20 వరకు గడువు విధించడంతో మండలాల్లో కుల, ఆదాయం సర్టిఫికెట్ల కోసం తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. సర్వర్ డౌన్‌తో సర్టిఫికెట్లు రాక బీసీలు ఆందోళన చెందుతున్నారన్నారు. కావున రుణ గడువు పెంచాలని కోరారు. లేని యెడల బీసీ బంద్ ప్రకటించాలన్నారు. అనంతరం సత్తుపల్లి తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. ఆయా కార్యక్రమాలలో మధుసూదన్‌రావు, లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు, ప్రసాద్, సత్యనారాయణ, రాజు, రాంప్రసాద్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

### ఇనుప సామగ్రి షాపుల్లో తనిఖీలు



షాపులో తనిఖీ చేస్తున్న రైల్వే పోలీసులు

కారేపల్లి: కారేపల్లిలోని పాత ఇనుప సామగ్రి షాపుల్లో ఆర్‌పీఎఫ్ (రైల్వే పోలీస్ ఫోర్స్) సిబ్బంది శనివారం తనిఖీలు చేపట్టారు. ఎస్ఐ ప్రసాద్ ఆధ్వర్యాన పలు షాపుల్లో తనిఖీ చేసి రైల్వేకు సంబంధించిన ఇనుప వస్తువులు ఉన్నాయా అని పరిశీలించారు. రైల్వేకు సంబంధించి సామగ్రి కొనుగోలు చేస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించడంతో పాటు ఎవరైనా సామగ్రి తీసుకొస్తే సమాచారం ఇవ్వాలని సూచించారు.

### పరిశ్రమలు నెలకొల్పకపోతే.. భూమి రైతులకు అప్పగిస్తాం

సత్తుపల్లిరూరల్: మండలంలోని బుగ్గపాడు మెగా ఫుడ్‌పార్కులో పరిశ్రమలు నెలకొల్పకుంటే భూములను రైతులకు అప్పగిస్తామని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ తెలిపారు. బుగ్గపాడు మెగా ఫుడ్‌పార్కును శనివారం పరిశీలించిన ఆయన మాట్లాడారు. ఇక్కడి ప్రైవేట్ కంపెనీలో కూలీలకు అతి తక్కువ నగదు చెల్లిస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నారన్నారు. అలాగే, రైతుల నుంచి భూమి తీసుకున్నా పరిశ్రమలు ఏర్పాటుచేయలేదని, ఇకనైనా పరిశ్రమలు స్థాపించకపోతే భూములను రైతులకు అప్పగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఐ.కృష్ణ, మందలపు శ్రీనివాసరెడ్డి, మేడ విజయ్‌బాబు, కంభంపాటి కాంతారావు, ప్రసాద్ యాదవ్, మేకపోతుల లాలేశ్వరరావు, పసల ఏడుకొండలు, బలుసుపాటి వెంకటేశ్వర్లు, ఏడుకొండలు, కిరణ్, అర్బర్ ఫాసా, భరత్‌గౌడ్ పాల్గొన్నారు.

### విద్యార్థులకు ఉచిత బస్ పాస్ సౌకర్యం

మధిర: మధిర పరిసర ప్రాంత విద్యార్థులకు ఆర్టీసీ ఉచిత బస్‌పాస్ సౌకర్యం కల్పించిందని మధిర డిపో మేనేజర్ దేవదానం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు 12 సంవత్సరాల లోపు బాలురు, 18 లోపు బాలికలకు బస్‌పాస్‌లను మధిర బస్టాండ్‌లోని ఆ కౌంటర్ల వద్ద అందించడం జరుగుతుందన్నారు. అదే విధంగా జూన్ 18 నుంచి ఆర్టీసీ గ్రామీణ, పట్టణ ప్రయాణికులకు టీ–9 టికెట్ రోజువారి పాస్‌లను రూ.వంద లకే అందిస్తుందని, ఈ పాస్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 వరకు చెల్లుబాటులో ఉంటుందన్నారు. పల్లె వెలుగు బస్సుల్లో మహిళలు (12 సంవత్సరాల నుంచి), సీనియర్ సిటిజన్ (ఆధార్ కార్డు కలిగి ఉన్న)లకు అందించే టీ–9 పాస్‌తో 60 కిలోమీటర్ల వరకు వెళ్లి రావచ్చన్నారు. అర్హులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

### నీట్ ర్యాంకర్లకు అభినందన

సత్తుపల్లి: జాతీయ స్థాయి వైద్య విద్య ప్రవేశపరీక్ష (నీట్) 52వ ర్యాంక్ సాధించిన గండికోట రశ్మిత, 567వ ర్యాంక్ సాధించిన సుహాస్‌గౌడ్‌లకు సత్తుపల్లి డాల్ఫిన్ మినిస్ట్రీలో శనివారం సత్కరించారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ రమాకాంత్, డాక్టర్ వసుమతీదేవి, డాక్టర్ కట్టా శివాజీ, డాక్టర్ మట్టా దయానంద్, డాక్టర్ రాగమయి, డాక్టర్ ఇమ్మడి ప్రసాద్, డాక్టర్ ఉడతనేని వెంకటేశ్వరరావు, వైద్యులు రమేష్‌చంద్ర, సిరికొండ హర్షిత్, శివకృష్ణ, రామహరీష్, సత్యప్రసాద్, శరత్, తులసీ, ఎస్.కిరణ్‌కుమార్, డాల్ఫిన్ నిర్వాహకులు పి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### ముగిసిన సామాజిక తనిఖీ ప్రజావేదిక

వైరారూరల్: వైరాలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి పనులపై నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదిక శనివారం ముగిసింది. మండలంలోని 22 పంచాయతీల్లో గ్రామస్థాయిలో సామాజిక తనిఖీ బృందాలు తనిఖీలు నిర్వహించి ప్రజావేదికలో ప్రవేశపెట్టారు. డీఆర్డీఏ అడిషనల్ పీడీ డి.శిరీష, క్లస్టర్ ఏపీడీ శ్రీదేవి, ఎంపీపీ పావని, జెడ్పీటీసీ కనకదుర్గ, వైరా ఎంపీడీఓ శ్రీదేవి ఇతర అధికారులు పవన్, రమేష్, అఖిలేష్, అనురాధ, కృష్ణ, జ్యోత్స్న, గంగరాజు పాల్గొన్నారు.

### సీపీఆర్ పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

మధిర: మధిర మండల పరిషత్ కార్యాలయంలో శనివారం దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పృథ్వీరాజ్ నాయక్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ, మున్సిపాలిటీ కార్యాలయ సిబ్బందికి గుండె పోటుకు సంబందించిన సీపీఆర్ పై అవగాహన కల్పించారు. ప్రాక్టికల్‌గా మానవ రూపంలో ఉన్న బొమ్మ ద్వారా ప్రమాదకర పరిస్థితిలో ఉన్నప్పుడు శ్వాస ఏ విధంగా పెంచాలి, ఛాతిపై రెండు చేతులు పెట్టి టైం నోట్ చేసుకొని ఏ విధంగా ఊపిరి పెంచాలి, నోటి ద్వారా శ్వాస ఊదడం తదితర విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సిలార్ సాహెబ్, తహసీల్దార్లు కృష్ణ, రాజేష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నేడు తాగునీటి దినోత్సవం

కొణిజర్ల: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు తాగు నీటి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తనికెళ్ల ముక్రిహిల్స్ వద్ద మిషన్ భగీరథ అధికారుల ఆధ్వర్యంలో ఆదివారం ఉత్సవాలు నిర్వహిచడం జరుగుతుంది. ఈ ఉత్సవాల్లో వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్, జిల్లా స్థాయి అధికారులు పాల్గొంటారు. ప్రతి గ్రామంలో మిషన్ భగీరథ ఓవర్ హెడ్ ట్యాంక్ నుంచి పంచాయతీ కార్యాలయాల వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది.

### మృతులకు నివాళి..

**బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వెంకట్రామయ్య..**



వెంకట్రామయ్య (ఫైల్)

బోనకల్: మండలంలోని గోవిందాపురం(ఎల్) గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వల్లంకొండ వెంకట్రామయ్య(75) అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందాడు. ఆయనకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని జెడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరావు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథం, టీడీపీ ఖమ్మం పార్లమెంట్ కమిటీ సభ్యుడు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ పీసీసీ మెంబర్ కిషోర్, సీపీఐ జిల్లా కార్యదర్శి ప్రసాదులతో పాటు పలువురు నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

**సీనియర్ కాంగ్రెస్ నాయకుడు..**

తల్లాడ: మండలంలోని బిల్లుపాడు గ్రామంలో శనివారం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సత్యనారాయణ(86) గుండె పోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఆయన మృత దేహాన్ని పలువురు నాయకులు సందర్శించి నివాళులర్పించారు.

### ఆర్వోబీని పరిశీలించిన ఎంపీడీఓ



దెబ్బతిన్న రైయిలింగ్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీఓ వేణుమాదవ్

బోనకల్: మండల కేంద్రంలోని ఆర్వోబీపై రెయిలింగ్ దెబ్బతిని ప్రమాదభరితంగా ఉండడంతో ఎంపీడీఓ వేణుమాదవ్ శనివారం పరిశీలించారు. రెయిలింగ్ పూర్తిస్థాయిలో దెబ్బతిని సువ్వలు బయటపడి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఎంపీడీఓ సంబంధిత అధికారులకు ఫోన్ చేసి మరమ్మతులు చేయాలన్నారు.